# బీఆర్ఎస్‌ను మరోసారి ఆదరించండి

◆ **ఎమ్మెల్యే బండ్ల తనయుడు సాకేత్‌రెడ్డి**

◆ **గట్టులో ఇంటింటి ప్రచారయాత్ర**


బీఆర్ఎస్‌లో చేరిన యువకులతో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గట్టు, నవంబర్ 9 : గెలిచినా, ఓడినా ఎల్లప్పుడూ ప్రజల్లో ఉండి వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకునే తన తండ్రి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని మరోసారి ఆదరించాలని బండ్ల సాకేత్‌రెడ్డి ప్రజలను కోరారు. ఇంటింటికీ కృష్ణన్న పలకరింపు కార్యక్రమంలో భాగంగా ఆయన మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారాన్ని గురువారం నిర్వహించారు. అంతకుముందు ఆయన అంబాభవాని ఆలయంలో పూజలు చేశారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు సాకేత్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓట్లప్పుడు మాత్రమే ప్రతిపక్షాలు ప్రజల దగ్గరికి వస్తాయనే విషయాన్ని గుర్తించాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి జరిగిందన్నారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని, ఇందులో భాగంగానే గురుకులాల ఏర్పాటు చేశారన్నారు. రైతు సంక్షేమ మేధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తూ రైతుబంధు, రైతుబీ మా ద్వారా రైతాంగాన్ని ప్రభుత్వం అన్నిరకాలుగా ఆదుకు ంటుందన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రామన్‌గౌడ్, ఎంపీపీ విజయ్‌కుమార్, పీఏసీసీఎస్ చైర్మన్ క్యామ వెంకటేశ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, బలిగేర సర్పంచ్ బాసు హనుమంతు, మాజీ సర్పంచ్ మోహన్‌గౌడ్, నాయకులు బస్వరాజు, రామునాయుడు, సంతోశ్, రామకృష్ణనాయుడు, హనుమంతురెడ్డి, జయసింహారెడ్డి పాల్గొన్నారు.


గట్టులో వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న బండ్ల సాకేత్‌రెడ్డి

### కాంగ్రెస్ వస్తే కష్టాలను కొనితెచ్చుకున్నట్లే

గద్వాల అర్బన్, నవంబర్ 9 : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొస్తే మనం మరోమారు కష్టాలను కొనితెచ్చుకున్నట్లేనని బీఆర్ఎస్ జిల్లా సమన్వయకర్త చిట్టెం పురుషోత్తంరెడ్డి పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రం బీఆర్ఎస్ కార్యాలయంలో మాట్లాడుతూ.. పదేండ్లలో బీఅర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఎంతో అభివృద్ధి చేసిందని గుర్తు చేశారు. 2018 ఎన్నికల అనంతరం గద్వాల ఎమ్మెల్యేగా బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి బాధ్యతలు తీసుకున్నప్పటికి నుంచి గద్వాల అభివృద్ధికి దాదాపు రూ. 2వేల కోట్ల నిధులు తీసుకువచ్చినట్లు గుర్తు చేశారు. గత పాలకులు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయకుండా కుంటు పడేశారన్నారు.

### ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

ధరూరు, నవంబర్ 9 : అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్, బీజేపీ నుంచి యూత్ సభ్యులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మండల కేంద్రానికి చెందిన 30 మంది యువకులు మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి జాంపల్లి గ్రామంలో గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోటెత్తిన నామినేషన్లు

అలంపూర్,నవంబర్ 9 : నామినేషన్ పత్రాలు సమర్పించే గడువు ముగుస్తుండటంతో గురువారం మంచి రోజు కావడంతో పది మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. ఉండవల్లి మండలం పుల్లూరు గ్రామానికి చెందిన విజయుడు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా, అలంపూరు పట్టణానికి చెందిన చిన్న మల్లయ్య బీజేపీ పార్టీ అభ్యర్థిగా, ఎర్రవల్లి మండలం యాక్తాపూర్ గ్రామానికి చెందిన బీసన్న స్వతంత్ర్య అభ్యర్థిగా, గట్టు మండలం లింగాపురం గ్రామానికి చెందిన లింగన్న ఆల్ఇండియా ఫార్వర్డ్ బ్లాక్‌పార్టీ అభ్యర్థిగా, అయిజకు చెందిన మాదన్న స్వతంత్ర్య అభ్యర్థిగా, అలంపూర్‌కు చెందిన కేశవులు బీఎస్పీ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. శాంతినగర్‌కు చెందిన ఆర్ఎస్ ప్రసన్నకుమార్ బీఎస్పీ అభ్యర్థిగా, శాంతినగర్‌కు చెందిన బంగి లక్ష్మన్ బీజేపీ అభ్యర్థిగా, అయిజ మండలం సంకాపురం గ్రామానికి చెందిన ప్రేమలత పల్లయ్య స్వతంత్ర్య అభర్థిగా, అయిజకు చెందిన మేరమ్మ స్వతంత్ర్య అభ్యర్థిగా నామినేషన్ పత్రాలను అలంపూరు రిటర్నింగ్ కార్యాలయంలో అందజేశారని ఆర్వో చంద్రకళ తెలిపారు. పది మంది అభ్యర్థుల్లో కొంత మంది డబుల్ సెట్లు వేశారు. మొత్తం 16 నామినేషన్ పత్రాలు దాఖలైనట్టు వివరించారు. నేడు 10వ తేది చివరిరోజు మధ్యాహ్నం 3 గంటల లోపు రిటర్నింగ్ కార్యాలయంలో ఉన్న అభ్యర్థుల నుంచి నామినేషన్ పత్రాలు స్వీకరించబడతాయన్నారు.

## గద్వాలలో 8 నామినేషన్లు దాఖలు..

గద్వాల అర్బన్, నవంబర్ 9 : గద్వాల నియోజకవర్గానికి సంబంధించి గురువారం 8 నామినేషన్లు దాఖలైనట్లు కలెక్టర్ వల్లూరుక్రాంతి తెలిపారు. బీఆర్ఎస్ నుంచి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, బండ్లజ్యోతి, బీజేపీ నుంచి శివారెడ్డి, బీఎస్పీ నుంచి అతికూర్ రహెమాన్, ఆల్ఇండియా ఫార్వర్ట్‌బ్లాక్ నుంచి గొంగళ్ల రంజిత్‌కుమార్, స్వతంత్ర అభ్యర్థులుగా వెంకటేశ్‌నాయక్, రవికుమార్, భారతీయ స్వదేశి కాంగ్రెస్ అభ్యర్థిగా కృష్ణ నామినేషన్లు వేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి అపూర్వచౌహాన్ తన చాంబర్‌లో వారి నామినేషన్లు స్వీకరించారు. నామినేషన్లకు శుక్రవారం చివరిరోజు కావడంతో అభ్యర్థులు ఎవరైనా ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తాని చెప్పారు.

## తనిఖీల్లో రూ.3.55 లక్షల పట్టివేత : ఎస్పీ

గద్వాల అర్బన్, నవంబర్ 9 : ఎన్నికల కోడ్‌ను దృష్టిలో పెట్టుకుని జిల్లా వ్యాప్తంగా పోలీసులు విస్తృతంగా చేపట్టిన తనిఖీల్లో రూ.3,55,000 నగదు పట్టుబడినట్లు ఎస్పీ రితిరాజు తెలిపారు. గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన డబ్బును జిల్లా గ్రీవెన్స్ రిడ్రెసెల్ కమిటీకి పోలీసు అధికారులు అప్పగించినట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు..

ఎర్రవల్లి చౌరస్తా, నవంబర్ 9 : రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలైన ఘటన బుధవారం కోదండాపూర్ పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్సై కృష్ణదేవ కథనం మేరకు.. గద్వాల్ మండలం పూడూరు గ్రామానికి చెందిన పరుశ(28) సొంతపని నిమిత్తం ద్విచక్ర వాహనంతో కర్నూల్ వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో వేముల స్టేజీ వద్ద కారు వెనుక నుంచి అతివేగంగా వచ్చి ఢీ కొనడంతో పరశకు తీ వ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం గద్వాల దవాఖానకు తరలించారన్నారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం కర్నూల్ దవాఖానకు తరలించారు. పరుశ తమ్ముడు నర్సింహ ఫిర్యాదు మేరకు కేసు న మోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## గుర్తు తెలియని వృద్ధురాలి మృతదేహం లభ్యం


వృద్ధ మహిళ మృతదేహం

గద్వాల అర్బన్, నవంబర్ 9 : గుర్తు తెలియని వృద్ధురాలి మృతదేహం లభ్యమైన ఘటన జమ్ములమ్మ చెరువులో చోటు చేసుకున్నది. గద్వాల రూరల్ ఎస్సై ఆనంద్ వివరాల మేరకు.. జమ్మిచేడు గ్రామ శివారు ప్రాంతంలో ఉన్న జమ్ములమ్మ చెరువులో ఒక గుర్తు తెలియని వృద్ధురాలి మృతదేహం లభ్యమైనట్లు తెలిపారు. వృద్ధ మహిళకు సంబంధించి ఘటనా స్థలంలో ఎలాంటి ఆధారాలు లభించలేదని, వయస్సు 55 ఏండ్లు ఉంటుందన్నారు. మహిళ ఎవరికైనా తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

## తొలిర్యాండమైజేషన్ ప్రక్రియపూర్తి


కంప్యూటర్‌లో వివరాలు పరిశీలిస్తున్న కలెక్టర్

గద్వాల, నవంబర్ 9 : సాధారణ ఎన్నికల్లో విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి తొలిర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తైందని కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. గురువారం ఐడీవోసీలో కలెక్టర్ చాంబర్‌లో పోలింగ్ సిబ్బంది, ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బందికి, ప్రక్రియ గద్వాల, అలంపూర్ నియోజకవర్గాలకు సంబంధించిన పోలింగ్ సిబ్బందిని కేటాయించి కంప్యూటర్‌లో చూయించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల్లో జరిగే అక్రమాలపై ఫిర్యాదులు చేయడానికి టోల్‌ఫ్రీ నంబర్ 1950, సి-విజిల్ యాప్ ద్వారా తెలియజేసేందుకు కంట్రోల్ గది అందుబాటులో ఉన్నదని ఎన్నికలకు సంబంధించి ఎవరైనా ఫిర్యాదులు చేయాలనుకుంటే ఈ నెంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. ఇది 24 గంటలు అందుబాటులో ఉంటుందని చెప్పారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను రికార్డు చేసి రిజిష్టర్లో నమోదు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## న్యాయంఅం దరికీ సమానమే

అలంపూర్, నవంబర్ 3 : న్యాయం అందరికీ సమాన హక్కు అని అలంపూర్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి కమలాపురం కవిత అన్నారు. గురువారం నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ దినోత్సవం పురస్కరించుకుని కోర్టులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం నవంబర్ 9 న నేషనల్ లీగల అథారిటీ డే గా నిర్వహిస్తున్నామన్నారు. భారతదేశ చట్టపరమైన ల్యాండ్ స్కేప్‌లో మైలురాయిగా నిలుస్తుందన్నారు. నేషనల్ లీగల్ సర్వీసెస్ ప్రకారం అథారిటీ ప్రాథమిక లక్ష్యం అట్టడుగు వెనుకబడిన పేదలకు ఉచితన్యాయ సేవలు, సహాయం అందించడమే లక్ష్యమన్నారు. భారత రాజ్యాంగంలో పొందుపర్చిన సమానత్వం, సామాజిక న్యాయం, యొక్క ప్రాథమిక సూత్రాలను సమర్థిస్తుందన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి లోక్అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకునే విధంగా పౌరులకు అవగాహన కల్పించాలని న్యాయవాదులకు సూచించారు. కార్యక్రమంలో ఏజీపీ క్యాతూరు నరసింహ పాల్గొన్నారు.

## అక్రమమద్యంపట్టివేత.. కేసు నమోదు

ఎర్రవల్లి చౌరస్తా, నవంబర్ 9 : అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదైన ఘటన ఇటిక్యాల పీయస్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్సై అశోక్ కథనం ప్రకారం.. గురువారం రోజు ఎర్రవల్లి మండలం షేక్‌పల్లి రోడ్డుపై తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో గార్లపాడు గ్రామానికి చెందిన మహేశ్ ఎర్రవల్లి వైన్స్‌ను నుంచి 15 లీటర్ల మద్యాన్ని తీసుకొని గార్లపాడు గ్రామంలో అధికధరలకు విక్రయించేందుకు తీసుకెళ్తున్న సమయంలో పట్టుకొని మహేశ్‌పై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.


NAMASTHE TELANGANA CLASSIFIEDS

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్




**PLOT FOR SALE**

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై ‘ 1 ’ లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి.
**Cont. 7799955358, 7799955357**
NT-MBNR

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794